

# చైనా వైద్యవిద్యకు ఆదరణ

## తక్కువ ఖర్చుతో నాణ్యమైన చదువు



చైనా యూనివర్శిటీలో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు

**(ప్రజాశక్తి-హైదరాబాద్ బ్యూరో)**

ఎంసెట్‌లో మంచి ర్యాంకు సాధించలేకపోయిన వారికి, ర్యాంకు వచ్చినా లక్షలాది రూపాయలు డొనేషన్లు చెల్లించలేని వారికి నేడు చైనా ఒక వరంలా మారింది. ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలతో, అతి తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వచ్చిన చైనా వైద్యవిద్య గురించి నేడు విద్యావర్గాల్లో పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. 'చైనాలో వైద్యవిద్య' పేర వెలుస్తున్న కన్సల్టెన్సీల ముందు విద్యార్థులు బారులు తీరుతున్నారు. ఎంసిఐ సూచించిన కొన్ని ప్రమాణాల పట్ల జాగ్రత్త వహిస్తే చైనాలో వైద్యవిద్య ద్వారా రాష్ట్ర విద్యార్థులు లబ్ధి పొందవచ్చని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

### చైనాలో ఎంబిబిఎస్...

అర్హత: ఇంటర్మీడియెట్ బైపిసిలో 50 శాతం మార్కులు, ఎంసిఐ ఎలిజిబిలిటి సర్టిఫికెట్

ఫీజు : సంవత్సరానికి 1,50,000 రూపాయల నుండీ 2 లక్షల రూపాయల వరకూ..

కోర్సు కాల వ్యవధి : నాలుగున్నర సంవత్సరాలు + ఒక సంవత్సరం ఇంటర్న్‌షిప్

ప్రముఖ యూనివర్శిటీలు : సుచౌవ్, జియాంగ్ సూ, నిగ్నియా, జెంగ్‌షుయ్, దలియన్, సిఎంయు


9849008186 ., మెడికో అబ్రాడ్, జూబ్లీ హిల్స్,

హైదరాబాద్. ఫోన్ : 040-55106668


### భారత విద్యార్థులకు మేలైన స్థానం...

వైద్యవిద్యను అభ్యసించాలనుకునే భారత విద్యార్థులకు చైనా అత్యంత ఆకర్షణీయంగా మారుతోంది. భారత వాతావరణ పరిస్థితులకు దగ్గర పోలిక ఉండటం, సంస్కృతి, సాంప్రదాయాల్లో సారూప్యత ఉండటం, మిగతా దేశాలతో పోలిస్తే ఎక్కువ భద్రత ఉండటం తదితర కారణాల వల్ల చైనాలో వైద్యవిద్యకు ఆదరణ పెరుగుతోంది. చైనా గత సంవత్సరం నుండి మాత్రమే ఇంగ్లీషులో విద్యాబోధనను ప్రారంభించింది. గతంలో చైనాలో వైద్యవిద్యను పొందాలనుకునేవారు ముందుగా చైనా భాషను నేర్చుకోవల్సి ఉండేది. నేడు ఆ ఇబ్బంది లేకపోవడంతో విద్యార్థులు మరింతగా ఆసక్తి చూపిస్తున్నారు. చైనాలోని అత్యంత ప్రాచీన విశ్వవిద్యాలయాల్లో నేడు ఆధునిక వైద్యవిద్యను ఉన్నత ప్రమాణాలతో అందిస్తున్నారు. చైనాలోని సుచౌవ్, జియాంగ్ సూ, నిగ్నియా, జెంగ్‌షుయ్, దలియన్ యూనివర్శిటీలకు అర్ధ శతాబ్దికి పైగా చరిత్ర ఉంది.

### ప్రవేశం పొందడం ఎలా...?

ఇంటర్మీడియెట్ బైపిసిలో 50 శాతం మార్కులు సాధించిన ఏ విద్యార్థి అయినా చైనాలో వైద్యవిద్యను అభ్యసించవచ్చు. ఎటువంటి ప్రవేశ పరీక్షా లేకుండా విద్యార్థులు ఆయా యూనివర్శిటీల్లో సీట్లను పొందవచ్చు. చైనాలోని ప్రతి యూనివర్శిటీ విదేశీ విద్యార్థుల కోసం 100 నుండి 150 సీట్లను రిజర్వ్ చేస్తోంది. విద్యార్థులు ఆయా యూనివర్శిటీలకు నేరుగా అప్లికేషన్లను పంపించడం ద్వారా సీట్లను పొందవచ్చు. అయితే విదేశాల్లో వైద్యవిద్యను అభ్యసించాలనుకునే ఏ విద్యార్థి అయినా ముందుగా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసిఐ) నుండి ఎలిజిబిలిటీ సర్టిఫికెట్‌ను విధిగా పొందాలి. యూనివర్శిటీలకు పంపే అప్లికేషన్లకు వీటిని జోడించాలి. ఈ విషయాలన్నింటిలో విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించడానికి అనేక కన్సల్టెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. హైదరాబాద్‌లోని సెయింట్ జోసఫ్ కన్సల్టెన్సీ, మెడికో అబ్రాడ్ సంస్థలు ఈ పాటికే అనేకమంది రాష్ట్ర విద్యార్థులను చైనాకు పంపిన అనుభవాన్ని సంపాదించాయి. సెయింట్ జోసఫ్ సంస్థ నుండి గత సంవత్సరం 150 మంది దాకా విద్యార్థులు చైనా వెళ్లారు. ఈ సంవత్సరం 450 మందికి పైగా విద్యార్థులను పంపించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సంస్థ ఎం.డి ఎస్.జైపాల్‌రెడ్డి 'ప్రజాశక్తి'కి తెలిపారు. వైద్యవిద్య కోసం దేశం నుండి చైనా వెళుతోన్న విద్యార్థుల్లో ఎక్కువమంది మన రాష్ట్రం వారేనని ఆయన అన్నారు.

### తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్య!

చైనాలో వైద్యవిద్య అతి తక్కువ ఖర్చుతో పూర్తవుతుంది. ఆయా యూనివర్శిటీల ప్రమాణాలను బట్టి సంవత్సరానికి 1,50,000 రూపాయల నుండి 2 లక్షల వరకూ ఖర్చవుతుంది. ఇందులో భోజనం, వసతి సౌకర్యాలు కూడా ఇమిడి ఉంటాయి. రాష్ట్రంలో అనేక ప్రైవేట్ కళాశాలలు మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు 15 లక్షల నుండీ 40 లక్షల వరకూ వసూలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తక్కువ ఖర్చుతో చైనాలో వైద్యవిద్య అందుబాటులోకి రావడంతో విద్యార్థులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఫీజులు తక్కువగా ఉన్నప్పటికీ నాణ్యత విషయంలో మాత్రం చైనా యూనివర్శిటీలు రాజీ పడటం లేదు. ప్రమాణాల ఆధారంగా మెడికల్ కళాశాలలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన ర్యాంకులలో చైనా నాల్గవ స్థానంలో ఉండగా మన దేశం 39వ స్థానంలో ఉంది. చైనాలో వైద్యవిద్య నాలుగున్నర సంవత్సరాల పాటు కొనసాగుతుంది. ఆ తర్వాత మరో సంవత్సరం పాటు మన దేశంలో ఇంటర్న్‌షిప్ (హౌస్ సర్జెన్సీ) చేయవలసి ఉంటుంది. అనంతరం ఎంసిఐ నిర్వహించే స్క్రీనింగ్ టెస్ట్‌లో విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలి. ఉత్తీర్ణులైన విద్యార్థులకు దేశంలో వైద్య వృత్తిని చేపట్టేందుకు ఎంసిఐ అనుమతినిస్తుంది. బ్యాచిలర్ డిగ్రీతో పాటు 39 పీజీ కోర్సుల్లో కూడా చైనా విదేశీ విద్యార్థులను ఆహ్వానిస్తుంది.

### ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

చైనా యూనివర్సిటీల్లో వైద్యవిద్యను అభ్యసించాలనుకునే వారు కింది జాగ్రత్తలను తప్పనిసరిగి పాటించాలని ఎంసిఐ, పలువురు విద్యావేత్తలు సూచిస్తున్నారు.

1. యూనివర్సిటీ సిలబస్‌కు ఎంసిఐ నిర్దేశించిన సిలబస్‌కు ఎంత శాతం సారూప్యత ఉంది?(ఎంసిఐ నిర్దేశించిన సిలబస్‌ను చదవని విద్యార్థులు మన దేశంలో వృత్తిని కొనసాగించడానికి అనర్హులు)
2. యూనివర్శిటీలో ఇంగ్లీష్ మీడియం ఉందా? ఉంటే ఎన్ని సంవత్సరాల నుండి కొనసాగుతోంది?
3. సంవత్సరానికి ఆ యూనివర్శిటీ నుండి ఎంతమంది విదేశీ విద్యార్థులు ఉత్తీర్ణులవుతున్నారు.?
4. కళాశాలకు అనుబంధంగా ఎన్ని ఆస్పత్రులు ఉన్నాయి?
5. యూనివర్శిటీ నుండి విదేశీ విద్యార్థులెవరైనా స్కాలర్‌షిప్ పొందుతున్నారా? లేదా?